'బీఆర్ఎస్ బీమా కార్యకర్తలకు ధీమా'

పురుషోత్తంకు చెక్కు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే నరేందర్

గిర్మాజీపేట, సెప్టెంబర్ 19: బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం తీసుకున్న ప్రతి కార్యకర్త కుటుంబానికి భరోసానిస్తున్నదని మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. 22వ డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకుడు పోదేటి బాబు ప్రమాదానికి గురికాగా పార్టీ కార్యకర్తలకు అందించే రూ.2 లక్షల ప్రమాద చెక్కును గురువారం శివనగర్‌లోని తన క్యాంపు కార్యాలయంలో బాధితుడి తండ్రి పురుషోత్తానికి మాజీ ఎమ్మెల్యే అందించారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సంక్షేమానికి తోడ్పాటునందిస్తుందని అన్నారు.

బాధిత కుటుంబాలకు పెద్ది పరామర్శ

చెన్నారావుపేట : మృతుడి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

చెన్నారావుపేట/నెక్కొండ, సెప్టెంబర్19 : బీఆర్ఎస్ పార్టీ చెన్నారావుపేట గ్రామ అధ్యక్షుడు కందకట్ల సాంబయ్య తండ్రి భిక్షపతి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, విషయం తెలిసిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి గురువారం దశ దిన కర్మకు హాజరై మృతుడి చిత్రపటానికి నివాళులర్పించారు. బాధితులను పరామర్శించారు. ఆయన వెంట జడ్పీ మాజీకోఆప్షన్ సభ్యుడు రఫీ, నాయకులు కంది కృష్ణచైతన్యరెడ్డి, మహేందర్‌రెడ్డి, మాదాసి కుమారస్వామి, కవి శిల్పా జగదీశ్, నరేందర్, రాసమళ్ల సతీశ్, మూడు రమేశ్, లక్మారెడ్డి, సాంబయ్య ఉన్నారు. అలాగే, నెక్కొండకు చెందిన బీఆర్ఎస్ నాయకులు కొమ్మారెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి అనారోగ్యంతో మృతిచెందగా బాధిత కుటుంబాన్ని పెద్ది సుదర్శన్‌రెడ్డి పరామర్శించారు. ఆయన వెంట పీఏసీఎస్ చైర్మన్ మారం రాము, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సంగని సూరయ్య, సొసైటీ మాజీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, న్యాయవాది కొమ్ము రమేశ్‌యాదవ్, నాయకులు తోట సాంబయ్య, కారింగుల సురేశ్, ముడిదినేని కమలాకర్, మహ్మద్ ఖలీల్, పొడిశెట్టి సత్యం, బత్తుల శ్రీనివాస్, బొడ్డుపెల్లి రాజు, ఈదునూరి శ్రీనాథ్ ఉన్నారు.

విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలి

డైనింగ్ హాల్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రేవూరి

గీసుగొండ, సెప్టెంబర్ 19: కస్తూర్బా పాఠశాలలో విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని వంచనగిరి కస్తూర్బా పాఠశాలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా డైనింగ్ హాల్, తరగతి గదులను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం వంచనగిరి గ్రామంలోని బీసీ కాలనీలో వర్షానికి బుంగ పడిన కల్వర్టు ప్రాంతాన్ని ఎమ్మెల్యే పరిశీలించి, తక్షణమే మరమ్మతు పనులను చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రియాజిద్దీన్, నాయకులు శ్రీనివాస్, కొమరారెడ్డి రమేశ్ పాల్గొన్నారు

IN THE COURT OF THE PRINCIPAL DISTRICT JUDGE AT WARANGAL

G.O.P.NO. 3 OF 2024

Alimi Rakesh, S/o Madhu, aged 23 years, Occu: Nil, R/o H.No.1-112, Gadepalli Village, Sangem Mandal, Warangal Dist., ...Infirm

Between:-

Alimi Madhu ...Petitioner

And

Whom so ever it may concern ...Respondent

To

The Manager, Indian Oversis Bank, Hanamkonda.

PUBLIC NOTICE

It is hereby informed that the above named petitioner filed the above G.O.P., to appoint the petitioner herein as guardian to Alimi Rakesh, S/o Madhu. If anybody have any objection in appointing the petitioner as guardian to Alimi Rakesh, S/o Madhu they can file their objections before the Principal District Judge at Warangal on 01-10-2024 at 10.30 a.m., If no objections are received the Court grant the relief as prayed for in the suit.

// BY ORDER OF THE COURT //

Sd/- **M. VASANTH KUMAR**

Advocate - Hanamkonda

నేడు విద్యుత్ లోకల్ కోర్టు

వర్ధన్నపేట, సెప్టెంబర్ 19 : మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ కార్యాలయం ఆవరణలో విద్యుత్ వినియోగదారుల లోకల్ కోర్టును శుక్రవారం నిర్వహించనున్నట్లు వినియోగదారుల ఫోరం చైర్మన్ వేణుగోపాలాచారి, సభ్యులు రమేశ్, చరణ్‌దాస్, ఏఈడీ రాజు, కన్న రాజు తెలిపారు. వర్ధన్నపేట, రాయపర్తి, మైలారం సబ్ స్టేషన్ల పరిధిలోని వినియోగదారులు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సమస్యలపై ఫిర్యాదు చేయవచ్చని సూచించారు.

Balaji Institute of Education

Approved by NCTE & Affiliated to KU, Warangal

Laknepally, Maheshwaram, NARSAMPET, Warangal Dist.

ADMISSION NOTIFICATION - 2024-25

B.Ed -"B" CATEGORY SEATS

Applications are invited from eligible candidates for admission into the B.Ed. Course under category - B Seats as follows:

Course: B.Ed. Intake: 50 'B'Category Seats: 12

Application form can be obtained from the College Office or download from the college website www.mcedn.org. Filled in applications along with relevant certificates shall be submitted in the college office on or before 30.09.2024 by 4pm. Appl. Fee is Rs.50/- Eligibility and admissions will be as per the guidelines of Govt. of Telangana and Competent Authority.

Chairman-Dr. A. Rajendra Prasad Reddy

NAMASTHE TELANGANA CLASSIFIEDS

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★ We are Hiring **PHARMACIST** (B.Pharmacy/M.Pharmacy). Fresher/ Experienced, PCI Certificate Must. Send your Resume to koorapatiads@gmail.com for more information Cont: 7337222096.

NTW-000

CHANGE OF NAME

I, **SAMBALAXMI M.** (Old Name) R/o H.No. 31-03-2047/A, TNGO's Colony, Phase-2, Road No.2, Hanamkonda City & Dist. TS., have changed my name as **DARA SARITHA** W/o **Late DARA BALARAJU** (New Name). For all my future purposes.

CHANGE OF NAME

★I, **MOHAMMED KHAJA SHAMSHUDDIN GULRAIZ** S/o **MD. KHAJA MOINUDDIN,** R/o. H.No. 7-7-131, Ujilibase, Hanamkonda, Warangal-506011, T.S. India, I have changed my name to **MOHAMMED KHAJA SHAMSUDDIN** and solemnly declare.

NTW-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

NAMASTHE TELANGANA CLASSIFIEDS

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777961

WARANAGAL 9182777556

JAYASHANKAR BHUPALPALLY - 9182777559

MULUGU - 9182777135

MAHABUBABAD - 9182777557

JANGAON - 9182777565

నర్సంపేట రూరల్ : స్టేషన్ వద్ద నినాదాలు చేస్తున్న మాజీ సర్పంచ్‌లు, బీఆర్ఎస్ నాయకులు

నల్లబెల్లి : పోలీస్‌స్టేషన్‌లో అరెస్ట్ అయిన మాజీ సర్పంచ్‌లు

ఖానాపురం : అరెస్ట్ అయిన బీఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్‌లు, నాయకులు

బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు

నెక్కొండ : బీఆర్ఎస్ నాయకులను అరెస్ట్ చేసిన ఎస్సై మహేందర్

నర్సంపేట రూరల్/ నెక్కొండ/ నల్లబెల్లి/ ఖానాపురం, సెప్టెంబర్ 19 : నర్సంపేటలో ప్రభుత్వ మెడికల్ కళాశాల, జనరల్ దవాఖాన భవనాల ప్రారంభోత్సవాలకు వస్తున్న మంత్రులను అడ్డుకుంటారన్న నేపథ్యంలో పోలీసులు గురువారం బీఆర్ఎస్ నాయకులకు ముందస్తుగా అరెస్టు చేశారు. నర్సంపేటలో మాజీ సర్పంచ్‌లు, బీఆర్ఎస్ నాయకులను ముందస్తుంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పార్టీ మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ, సర్పంచ్‌ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు కొడారి రవన్న, మాజీ సర్పంచ్‌లు గొడిశాల రాంబాబు, మొలుగూరి చంద్రమౌళితో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేశారు. అలాగే, వారిని స్థానిక పోలీసులు చుట్టు ప్రక్కల ఉన్న పోలీస్‌స్టేషన్లకు వాహనాల్లో తిప్పించారు. దీంతో అక్రమ అరెస్టులను బీఆర్ఎస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. కాగా, నర్సంపేటలో మెడికల్ కాలేజీని ఏర్పాటు చేసి, ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షలను నెరవేర్చిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిని, బీఆర్ఎస్ నాయకులను ప్రారంభోత్సవ సమయంలో అరెస్ట్ చేయడం హేయనీయని నెక్కొండ సొసైటీ చైర్మన్ మారం రాము, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సంగని సూరయ్య అన్నారు. బీఆర్ఎస్ నాయకులను ముందస్తుగా అరెస్ట్‌చేసి రాత్రివేళ పోలీస్‌స్టేషన్‌కు తరలించడం సిగ్గుచేటన్నారు. అరెస్ట్‌యిన వారిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సంగని సూరయ్య, సొసైటీ చైర్మన్ మారం రాము, తోట సాంబయ్య, మాజీ సర్పంచ్‌లు ఆలకుంట సురేందర్, కర్పూరపు శ్రీనివాస్, మహ్మద్ ఖలీల్, బళ్ల వెంకన్న, గాడుదుల కుమార్, మంగిశెట్టి కొమ్మాలు, కోల సారంగం, భూపతి వీరేశ్, లక్కాకుల రాజు ఉన్నారు. నల్లబెల్లిలో కూడా ఎస్సై ప్రశాంత్‌బాబు ఆధ్వర్యంలో బుధవారం అర్ధరాత్రి గ్రామాల సర్పంచ్‌లను నిర్బంధించి ఠాణాకు తరలించి అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా నాగరాజుపల్లె గ్రామానికి చెందిన మహిళా మాజీ సర్పంచ్ గోనె శ్రీదేవి కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ ఇటీవలే ఆపరేషన్ చేసుకుని, తీవ్ర అనారోగ్యంతో ఉన్నా పోలీసులు రాత్రి వేళ తమ వాహనంలో బలవంతంగా ఎక్కించి పోలీస్‌స్టేషన్‌కు తరలించడాన్ని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఖండించారు. అరెస్టయిన వారిలో మాజీ సర్పంచ్‌లు నానెబోయిన రాజారాం, లావుడ్యా తిరుపతినాయక్, రత్నాకర్‌రావు, ఊరటి అమరేందర్‌రెడ్డి, నూనావత్ వెంకన్ననాయక్, కరివేదుల వెంకట్‌రెడ్డి, సర్పంచులు ఉన్నారు. ఖానాపురంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ సర్పంచ్‌లు భూస రమా అశోక్, గుగులోత్ సుమన్‌ను పోలీసులు బుధవారం అర్ధరాత్రి అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అప్పులు చేసి గ్రామాల్లో అభివృద్ధి పనులు చేశామని, బిల్లులు చెల్లించాలని శాంతి యుతంగా పోరాడుతున్న తమను అక్రమంగా అరెస్టు చేయడం బాధాకరమన్నారు. కాగా, మాజీ సర్పంచ్‌లతో పాటు బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేయడాన్ని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహాలక్ష్మీ వెంకటనర్సయ్య ఖండించారు. వెంకన్న, హత్య, భూక్యా వెంకన్న, అశోక్, గొర్రె రవి పాల్గొన్నారు.

ఆత్మహత్యకు ప్రేరేపించిన ముగ్గురి రిమాండ్

ఖిలావరంగల్, సెప్టెంబర్ 19 : ఆత్మహత్యకు ప్రేరేపించి ఒకరి మృతికి కారణమైన ముగ్గురిని గురువారం వరంగల్ రైల్వే పోలీసులు అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. జీఆర్పీ ఎస్సై మోయినుద్దీన్ కథనం ప్రకారం. సంగెం మండలం కుంటపల్లి గ్రామానికి చెందిన కలకొండ మహేందర్‌ను అతడి పెద్దనాన్న వెంకటనారాయణ, పెద్దమ్మతోపాటు సోదరి ముగ్గురు కలిసి డబ్బుల విషయంలో తిట్టి, కొట్టి గొడవ చేశారు. దీంతో మనస్తాపానికి గురైన అతడు మే నెల 14న చింతలపల్లి, ఎల్గూరు రైల్వే స్టేషన్ల మధ్య గుర్తు తెలియని రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ముగ్గరిని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

ఆటోను ఢీకొట్టిన ఇసుక ట్రాక్టర్

వర్ధన్నపేట, సెప్టెంబర్ 19 : మండలంలోని ఇల్లంద సమీపంలో పాలకేంద్రం వద్ద గురువారం ఆటోను ఇసుక ట్రాక్టర్ ఢీకొట్టడంతో ఇద్దరికి గాయాలయ్యాయి. గ్రామస్తులు, పోలీసుల కథనం ప్రకారం.. ఇల్లంద గ్రామం నుంచి వరంగల్ వైపు వెళుతున్న ఆటోను ఎదురుగా వస్తున్న ఇసుక ట్రాక్టర్ ఢీకొట్టింది. దీంతో ఆటోలో ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులతో పాటు డ్రైవర్‌కు గాయాలయ్యాయి. ఆటో ముందు భాగం పూర్తిగా పాడైపోయింది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రులను ఎంజీఎం దవాఖానకు తరలించారు. కాగా, క్షతగాత్రుల వివరాలు తెలియాల్సి ఉంది.

అంత్యక్రియలకు ఆర్థికసాయం

గీసుగొండ, సెప్టెంబర్ 19 : మండల కేంద్రానికి చెందిన మాజీ జర్నలిస్టు మేకల దాసు, గొర్ల కాపరిగా జీవనం సాగిస్తున్న చాపర్తి సాంబయ్య అనారోగ్యంతో మరణించడంతో వారి అంత్యక్రియల కోసం అదే గ్రామానికి చెందిన ఎస్‌బీఐ రిటైర్డ్ మేనేజర్ పెగళ్లపాటి లక్ష్మీనారాయణ మానవత్వంతో స్పందించి గురువారం మృతుల కుటుంబాలకు రూ.5వేల చొప్పున ఆర్థికసాయం అందజేశారు. బాధిత కుటుంబాలను పరామర్శించారు.

23న కలెక్టరేట్ ఎదుట ధర్నా

ఖిలావరంగల్, సెప్టెంబర్ 19 : దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఈ నెల 23న వరంగల్ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్షుడు సంఘీ ఏలెందర్, ప్రధాన కార్యదర్శి జన్ను రవి తెలిపారు. దేశ వ్యాప్తంగా ఎస్సీ సబ్ ప్లాన్ చట్టం అమలుతోపాటు రాష్ట్ర అసెంబ్లీలో జనాభా ఆధారంగా బడ్జెట్ కేటాయింపు, ప్రైవేట్ రంగాల్లో దళితులకు రిజర్వేషన్ అమలు, ఎస్సీ ఇండస్ట్రీ సబ్సిడీ తదిరత డిమాండ్ల పరిష్కారం కోసం ధర్నా చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

'కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని నిర్వహించాలి'

పోచమ్మమైదాన్, సెప్టెంబర్ 19 : ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, ఆచార్య కొండా లక్ష్మణ్ 12వ వర్ధంతిని ఈ నెల 21న నిర్వహించాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటాపాముల వెంకట్రాములు కోరారు. నిజాం నిరంకుశ పాలన, భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని, ఆయన వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.

సదస్సును జయప్రదం చేయాలి

పోచమ్మమైదాన్, సెప్టెంబర్ 19: హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో శుక్రవారం నిర్వహించే తెలంగాణ రాష్ట్ర మాదిగ, మాదిగ ఉపకులాల చర్మకారులు, చెమరుమోచి ఉపకులాల సదస్సును జయప్రదం చేయాలని ట్యానరీ అండ్ లెదర్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు కొత్తూరి యాకేందర్ పిలుపునిచ్చారు. దేశాయిపేటలో గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చర్మకారుల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ రాష్ట్ర సదస్సుకు చర్మకారులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. సమావేశంలో నాయకులు జేజే సుశీరాజ్, మహ్మద్ అఫ్రోజ్, జేఈ ప్రసాద్, తాళ్ల అశోక్, జేఎం యెహోషువా తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా సవరణకు సహకరించాలి

వర్ధన్నపేట : ఓటర్ల జాబితాపై రాజకీయ ప్రతినిధులకు సూచనలు ఇస్తున్న అధికారులు

వర్ధన్నపేట/పర్వతగిరి/రాయపర్తి/సంగెం/గీసుగొండ, సెప్టెంబర్ 19 : ఓటర్ల జాబితాల సవరణకు అన్ని రాజకీయ పార్టీల ప్రముఖులు సహకారం అందించాలని వర్ధన్నపేట మండల ప్రత్యేక అధికారి వీ వెంకటేశ్వర్లు కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం పంచాయతీ 2వ సాధారణ ఎన్నికల ముసాయిదా ఓటర్ల జాబితాపై రాజకీయ పార్టీల నాయకులకు అవగాహన సదస్సు నిర్వహించారు. వార్డుల వారీగా ఓటర్ల ముసాయిదా జాబితాలను ప్రకటించారు. సవరణల కోసం ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటరమణ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తూళ్ల కుమారస్వామి, బీజేపీ, కాంగ్రెస్ అధ్యక్షులు ఆర్.కుమారస్వామి, ఎద్దు సత్యనారాయణ పాల్గొన్నారు. అలాగే, పర్వతగిరిలో ఎంపీడీఓ మాలోతు శంకర్ నాయక్ నేతృత్వంలో జరిగిన సమావేశంలో ఎంపీవో పాక శ్రీనివాసులు, సూపరింటెండెంట్ రూపేశ్, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు. రాయపర్తిలో అఖిలపక్ష నాయకులతో ఎంపీడీవో గుగులోత్ కిషన్‌నాయక్ సదస్సు నిర్వహించారు. సమావేశంలో ఎంపీవో కూచన ప్రకాశ్, రాజకీయ నేతలు పూస మధు, నూనె అనిల్‌కుమార్ యాదవ్, గాజు యాకయ్య, గుగులోత్ అరుణ్‌నాయక్, కోతి కల్యాణ్‌గౌడ్, భూక్యా సమ్మయ్య పాల్గొన్నారు. సంగెంలో ఎంపీడీవో కాసర్ల రవీందర్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఎంపీవో కొమురయ్య, పార్టీల నాయకులు పాల్గొన్నారు. గీసుగొండలో ఎంపీడీవో కమలాకర్ ఎంపీవో ప్రభాకర్‌తో కలిసి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. సెప్టెంబర్ 13 నుంచి 21 వరకు ఓటర్ల జాబితాపై అభ్యంతరాల స్వీకరణ ఉంటుందని తెలిపారు.

విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలను పెంపొందించాలి

చెన్నారావుపేట : కార్యక్రమంలో మాట్లాడుతున్న సృజన్‌తేజ

చెన్నారావుపేట/ఖానాపురం/నల్లబెల్లి/ఖానాపురం, సెప్టెంబర్19 : విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలను పెంపొందిచాలని జిల్లా మానిటరింగ్ అధికారి ఉండ్రాతి సృజన్‌తేజ అన్నారు. గురువారం చెన్నారావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రైమరీ లెవల్ స్కూల్ కాంప్లెక్స్ సమావేవంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. నవంబర్‌లో జరిగే న్యాస్ పరీక్షకు విద్యార్థులను సంసిద్ధం చేయాలన్నారు. సమావేశంలో నోడల్ అధికారి సరళ, కాంప్లెక్స్ హెచ్ఎం పాపమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అలాగే, ఖానాపురం మండలం బుధరావుపేట ప్రభుత్వ పాఠశాలను సృజన్‌తేజ తనిఖీ చేశారు. ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలన్నారు. ఎంఎన్‌వో చరణ్‌సింగ్, కాంప్లెక్స్ హెచ్ఎం హుస్సేన్, సీఆర్‌పీలు భాస్కర్, వీరస్వామి పాల్గొన్నారు. కాగా, బుధవారావుపేటలో నిర్వహించిన స్కూల్ కాంప్లెక్స్ సమావేశానికి హాజరై మాట్లాడారు. హెచ్ఎం ఆరీఫ్ హుస్సేన్, ఎంఎన్‌వో చరణ్ పాల్గొన్నారు. నల్లబెల్లిలోని కస్తూర్బా ఆశ్రమ పాఠశాలను సృజన్‌తేజ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట ఇన్‌చార్జి ప్రత్యేక అధికారి ప్రభావతి, ఏటీఆర్ చార్యులు, ఉపాధ్యాయులు శృతి, శ్రీమాత ఉన్నారు.

రాయపర్తి, పర్వతగిరిలో..

రాయపర్తి/పర్వతగిరి : రాయపర్తి మండల కేంద్రంలోని జడ్పీఎస్ఎస్‌లో కాంప్లెక్స్ హెచ్ఎంలు, ఉపాధ్యాయులతో డీసీఈబీ కార్యదర్శి గారె కృష్ణమూర్తి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి పలు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో మండల నోడల్ ఆఫీసర్ వీ శ్రీనివాస్, ఆర్పీలు రజినీకాంత్, వెంకటేశ్వర్‌రావు, కే శ్రీనివాస్‌రెడ్డి, వెంకటరమణ, బీ రమేశ్, వెంకన్న, ఎల్లాగౌడ్, కిరణ్ పాల్గొన్నారు. అలాగే, పర్వతగిరి మండలం కేంద్రంలో పర్వతగిరి, సంగెం మండలాల తెలుగు భాషా ఉపాధ్యాయుల అప్పర్ ప్రైమరీ స్కూల్ కాంప్లెక్స్ సమావేశాన్ని కాంప్లెక్స్ హెచ్ఎం పాక రమేశ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆర్పీ డాక్టర్ మడత భాస్కర్, సీఆర్‌పీలు ప్రవీణ్, శ్రీనివాస్ పాల్గొన్నారు

నర్సంపేట : ర్యాలీ నిర్వహిస్తున్న ముస్లింలు

ఘనంగా 'మిలాద్ ఉన్ నబీ'

నర్సంపేట, సెప్టెంబర్ 19 : నర్సంపేటలో మిలాద్ ఉన్ నబీ ఉత్సవాలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లింలు పండ్లు, పానియాలు పంపిణీ చేశారు. మల్లంపెల్లి రోడ్డు నుంచి అంబేద్కర్ సెంటర్ మీదుగా వరంగల్ రోడ్డు కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మౌలానా షాహిద్ రజా, మౌలానా రియ్యాన్ రజా మహ్మద్ రియాజుద్దీన్, షేక్ రశీద్, యాకూబ్, హజీపాషా, బుడెన్, హఫీజ్, ఖలీల్, జలీల్, సర్దార్ జూహేద్, మహబూబ్, సాధిక్, ఖాదర్, సోను, మున్ను, అఫ్రోజ్, ఇమ్రాన్, తాజ్, రఫీ, సర్వర్, షారూక్, ఖాజా, రయ్యాన్, ఉలూమ్ పాల్గొన్నారు.

మోయిన్‌పురలో..

పోచమ్మమైదాన్ : వరంగల్ 21వ డివిజన్ ఎల్‌బీనగర్‌లోని మోయిన్‌పురలో మిలాద్ ఉల్ నబీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు, కార్పొరేటర్ ఫుర్ఖాన్, గోరంటల రాజు, మత పెద్దలు పాల్గొన్నారు.

సైబర్ సెక్యూరిటీపై అవగాహన ఉండాలి

నర్సంపేట రూరల్, సెప్టెంబర్ 19 : విద్యార్థులకు సైబర్ సెక్యూరిటీపై పూర్తి అవగాహన ఉండాలని నాస్కం సంస్థ యజమాని మ్రినాల్ రొక్క అన్నారు. గురువారం లక్నెపల్లి శివారు బాలాజీ విద్యా సంస్థల్లో నాస్కం ఫౌండేషన్, స్మార్ట్ బ్రెయిన్ ఆధ్వర్యంలో సైబర్ సెక్యూరిటీపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో బిట్స్ సెక్రటరీ డాక్టర్ రాజేశ్వర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ వీఎస్ హరిహరన్, ఏవో సలేంద్ర సురేశ్, డాక్టర్ నారాయణ పాల్గొన్నారు.

హిందీ భాషా దినోత్సవం

ఖానాపురం, సెప్టెంబర్ 19 : హిందీ భాషా దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం హిందీ పఖ్వాడా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు క్రీడా పోటీలను నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం హిందీ అధ్యాపకులను సన్మానించారు. వరంగల్ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి శ్రీధర్‌సుమన్, ఇన్‌చారిజ ప్రిన్సిపాల్ సదానందం, లైబ్రేరియన్ సుధీర్‌కుమార్, అధ్యాపకులు విజయ్‌కుమార్, తిరుపతమ్మ, సంజీవ, రాజేశ్, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

మూడు తండాలను జీపీ చేయాలని గ్రామసభ

పర్వతగిరి, సెప్టెంబర్ 19 : మండలంలోని ఉట్టితండా, అక్యా తండా, బోటికాడి తండాలను కలిపి జీపీగా మార్చాలని స్థానిక ప్రజల అభ్యర్థన మేరకు, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సిఫార్సుతో ఏబీ తండా గ్రామ పంచాయతీ వద్ద గురువారం ఎంపీడీఓ మాలోతు శంకర్ నాయక్ నేతృత్వంలో గ్రామ సభ నిర్వహించారు. ఏబీ తండా నుంచి ఈ తండాలు సుమారు 6 కిలోమీటర్ల దూరంలో ఉన్నందున ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు పేర్కొన్నారు. మూడు తండాలను కలిపి నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయడానికి అందరూ ఏకగ్రీవంగా మద్దతు తెలిపినందున ప్రతిపాదనలను ఉన్నతాధికారులకు పంపుతున్నట్లు ఎంపీడీవో తెలిపారు.

'గిరిజన మంత్రిని అవమానించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి'

చెన్నారావుపేట, సెప్టెంబర్ 19 : గిరిజన కులానికి చెందిన మంత్రి సీతక్కను ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అవమానపరిచాడని చెన్నారావుపేట మండలం పుల్లాయబోడు తండాకు చెందిన మాజీ సర్పంచ్ సమ్మునాయక్ ఆరోపించారు. గురువారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ నర్సంపేటలో జరిగిన జిల్లా ప్రభుత్వ దవాఖాన ప్రారంభోత్సవానికి ఉమ్మడి జిల్లా మంత్రి అయిన సీతక్కను ఆహ్వానించకపోవడం గిరిజనులను అవమానించినట్లేనని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఎంతో కష్టపడి తెచ్చిన మెడికల్ కళాశాల ప్రారంభోత్సవానికి గిరిజన ఓట్లతో గెలిచిన ఎమ్మెల్యే మాధవరెడ్డి గిరిజన మంత్రిని పిలవక పోవడం బాధాకరమన్నారు. గిరిజన ప్రాంతంలో జరుగుతున్న కార్యక్రమంలో గిరిజన మంత్రి గుర్తుకు రాలేదా? అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే మాధవరెడ్డికి గిరిజనులపై చిన్న చూపు తగదన్నారు.

స్వచ్ఛత కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న శాస్త్రవేత్తలు, విద్యార్థులు

'జీవజాతులను రక్షించుకుందాం'

ఖానాపురం, సెప్టెంబర్ 19 : జీవజాతులను రక్షించుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జూలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా శాస్త్రవేత్తలు డాక్టర్ ఎస్ఎస్ జాదవ్, నరేశ్, శివశంకర్, సోమేశ్, భరత్ అన్నారు. గురువారం మండలంలోని పాకాల ఏక్ పేడ్‌కే నామ్ ఆధ్వర్యంలో పాకాల అభయారణ్యంలో మొక్కలు నాటి, ప్లాస్టిక్ వస్తువులను ఏరి పారేశారు. ఈ సందర్భంగా సైంటిస్టులు మాట్లాడుతూ రాంసార్ సైట్ పేరిట దేశంలోని మంచినీటి సరస్సులను కాలుష్యరహితంగా తీర్చిదిద్దడానికి కేంద్రం పనులు చేపట్టిందన్నారు. ఇందులో భాగంగా పాకాల సరస్సును ఎంపిక చేసేందుకు సర్వే నిర్వహిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో బీట్ అధికారులు రమేశ్, సుదర్శన్ పాల్గొన్నారు.

పాకాలను పర్యాటకంగా అభివృద్ధి చేస్తాం

ఖానాపురం, సెప్టెంబర్19: జిల్లాలో పర్యాటక ప్రాంతమైన పాకాల ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నట్లు డీఎఫ్‌వో అనూజ్ అగర్వాల్ తెలిపారు. గురువారం పాకాల అభయారణ్యాన్ని, పాకల సరస్సును, బటర్ ఫ్లై గార్డెన్‌ను పరిశీలించిన అనంతరం ఫారెస్టు అధికారులు, సిబ్బందితో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎఫ్‌వో మాట్లాడుతూ పాకాల ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు తగిన ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. అడవుల సంరక్షణకు సిబ్బందికి తగు సూచనలు ఇచ్చామని చెప్పారు. కార్యక్రమంలో ఎఫ్ఆర్‌వో రవికిరణ్, డీఆర్‌వో సుధాకర్ పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే ఎదుగుదల

కాట్రపల్లిలో సామూహిక అక్షరాభ్యాసం చేయిస్తున్న సీడీపీవో డెబోరా

రాయపర్తి, సెప్టెంబర్ 19 : అంగన్‌వాడీ కేంద్రాల్లో అందజేస్తున్న పౌష్టికాహారాన్ని గర్భిణులు, బాలింతలు సక్రమంగా వినియోగించుకున్నప్పుడే పిల్లల్లో ఎదుగుదల సాధ్యమవుతుందని వర్ధన్నపేట ఐసీడీఎస్ సీడీపీవో డెబోరా సూచించారు. గురువారం మండలంలోని కాట్రపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో మండల స్థాయి పౌష్టికాహార అవగాహన సదస్సు నిర్వహించారు. సూపర్‌వైజర్లు మాధవీలత, విజయలక్ష్మీలతో కలిసి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం కాట్రపల్లి పల్లె దవాఖాన వైద్యాధికారి డాక్టర్ మహేశ్‌తో గ్రామంలోని గర్భిణులు, బాలింతలకు ప్రత్యేక వైద్య పరీక్షలు చేయించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. పిల్లలకు సామూహిక అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామ ప్రత్యేకాధికారి మాడిశెట్టి శ్రీప్రియ, పంచాయతీ కార్యదర్శి బొర్రె రాజేందర్, అంగన్‌వాడీ టీచర్లు మహ్మద్ సాహెబున్నీసా, యాకూబీ, అయిత విజయారాణి, కృష్ణవేణి, వీద చంద్రకళ, ఆకారపు శశిరేఖ, గారె కవిత, గుగులోత్ సుజాత పాల్గొన్నారు.

ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న హెచ్ఎం వెంకన్న

రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఆరెపల్లి విద్యార్థుల ఎంపిక

కాశీబుగ్గ, సెప్టెంబర్19 : రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఈ నెల 21 నుంచి 23 వరకు జరిగే రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఆరెపల్లి జడ్పీఎస్ఎస్ విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఎంపికైన ఎస్‌కే గుడియా, ఎస్‌కే యాస్మిన్, ఎస్‌కే గుల్షర్, కే శశాంక్‌ను హెచ్ఎం తూముగంటి వెంకన్న, పీడీ పూజారి అశోక్‌బాబుగౌడ్, ఏఎంసీ చైర్‌పర్సన్ సరోజన అభినందించారు. 10న వరంగల్‌లో జరిగిన జిల్లా స్థాయి జూనియర్స్ సాఫ్ట్‌బాల్ సెక్షన్స్‌లో వీరు ప్రతిభ చూపినట్లు వివరించారు.

'సమష్టి కృషితో ఆర్థికంగా ఎదగాలి'

కాశీబుగ్గ, సెప్టెంబర్19 : సమష్టి కృషితో మాదిగలు ఆర్థికంగా ఎదగాలని వర్ధన్నపేట బీఆర్ఎస్ డివిజన్ల ఫోరం కన్వీనర్, వరంగల్ పీఏసీఎస్ డైరెక్టర్ నేరెళ్ల రాజు పిలుపునిచ్చారు. గురువారం 3వ డివిజన్‌లోని కొత్తపేటలోని దుబ్బగుండ్ల మైదాన ప్రాంతంలో ఈసంపల్లి సుదర్శన్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో రాజు మాట్లాడారు. సభ్యులంతా సకాలంలో డబ్బులు చెల్లించి సంఘం అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. సమావేశంలో పద్మశాలీ సంఘం అధ్యక్షుడు సుధాకర్, సొసైటీ డైరెక్టర్ కొండ కుమారస్వామి, లంకా ప్రతాపురెడ్డి, పిట్టల రాజు, సంఘం ప్రధాన కార్యదర్శి బొచ్చు రాజు, గౌరవ అధ్యక్షుడు ఈసంపెల్లి సంజీవ, చైర్మన్ జన్ను సతీశ్, కోశాధికారి సిలువేరు అశోక్, శ్రీనివాస్, బాబు, ఐలయ్య, పచ్చ రాజు, రవి, జేమ్స్, లాజర్ పాల్గొన్నారు.

తేజస్వినిని సన్మానిస్తున్న హెచ్ఎం రంగారావు, ఉపాధ్యాయులు

ఉపాధ్యాయురాలు తేజస్వినికి సన్మానం

నెక్కొండ, సెప్టెంబర్ 19 : జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న తెలుగు భాషోపాధ్యాయురాలు అనుముల తేజస్వినిని నెక్కొండలో ఉపాధ్యాయులు గురువారం ఘనంగా సన్మానించారు. జడ్పీ ఉన్నత పాఠశాలలోకాంప్లెక్స్ హెచ్ఎం రంగారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆమెకు పూలమాల వేసి శాలువా కప్పారు. నెక్కొండకు చెందిన తేజస్విని చెన్నారావుపేట కస్తూర్బాలో 13 ఏళ్లుగా పనిచేస్తున్నారు. కార్యక్రమంలో మండల నోడల్ అధికారి బీ రవికుమార్, ఆర్‌పీ నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.